నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 8 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజయేంద్ర గుప్తా , బీహార్ మంత్రి సంతోష్ సుమన్ మనీజీ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





# అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 480 అర్జీలు

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, తాగు నీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీఓలు తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. పీజిఆర్ఎస్ అర్జీలను

మిగతా 2లో





# పీజీఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

## చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:**

పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్‌లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా, 26 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా శాప్ చైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మలు విచ్చేసి టిడిఆర్ బాండ్ల అవకతవకలకు పాల్పడిన వారిపై విచారణ జరపాలని, ఇవ్వాల్సిన వారికి పారదర్శకంగా అందజేయాలని కమిషనర్‌ను కోరారు. వేశాలమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ నరసింహ ఆచారి కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్.బి. నగర్ నందు ఆక్రమిత స్థలంలో మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ వినియోగిస్తున్నారు పరిష్కరించాలని, సంజీవయ్య నగర్‌లో రాకపోకల మార్గం ఆక్రమించారని, ఆస్తిపన్ను అధికంగా వస్తోంది తగ్గించాలని, అమెరికా



మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 121 ఫిర్యాదులు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీలు రవి, మనోహరాచారి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కె.రవి మనోహరాచారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 121 ఫిర్యాదులు వచ్చాయి. మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 121 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార

మిగతా 2లో



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 121 ఫిర్యాదులు

(మొదటిపేజీ తరువాయి)



మార్గం చూపవల సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంల సిఐలు సాధిక్ అలీ ఎస్పి, శరత్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఇమ్రాన్ భాష, రాములు, బాబి, హుస్సేన్ భాష, మురళి ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల ఆలయ కమిటీ అధ్యక్షుకి సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసి ఉన్న ద్రౌపతి సమేత ధర్మరాజుల



ఆలయం కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన రవియాదవ్‌ను ముస్లింలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణం మైనారిటీ నాయకులు, కార్యక్రమంలో షేక్ సందాని, జయ, జిలానీ బాషా, రమేష్, యాకూబ్, సుధాకర్, ఫయాజ్, ప్రవీణ్, ఖలందర్, సురేష్, సీను, సురేష్ పాల్గొన్నారు.

## గంటా ఊరు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఘంటా ఊరు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని బీసీ జిల్లా ప్రెసిడెంట్ గోవిందస్వామి ఆర్డీవో భవానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. బీసీ జిల్లా ప్రెసిడెంట్ గోవిందస్వామి మాట్లాడుతూ గంట ఊరు కాలనీలో ఉన్న మట్టి రోడ్లకు సీసీ రోడ్లు వేయాలని తెలిపారు. డ్రైనేజీ మురికి నీరు కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. గంటా ఊరు కాలనీలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం పదవ తరగతి వరకు ఇక్కడే ఏర్పాటు చేయాలన్నారు. గంటా ఊరు కాలనీవాసులకు సమావేశ మందిరాలు ఏర్పాటు చేయుటకు మీటింగ్ హాలు ఏర్పాటు చేయుటకు పెళ్లిళ్లు జరుపుకొనుటకు ప్రభుత్వం హాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. గంటా ఊరు కాలనీ ప్రజల సౌకర్యార్థం కోసం పెద్ద నీటి ట్యాంకు ను ఏర్పాటు చేయాలన్నారు. పై సమస్యలను తక్షణమే జిల్లా కలెక్టర్కు ఈ వినతి పత్రాన్ని పంపాలని పలమనేరు ఆర్డీవో భవానికి బీసీ ఫ్రంట్ అధ్యక్ష కార్యదర్శులు విన్నవించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ.. వ్యక్తికి గాయాలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల సచివాలయం సమీపంలో రాత్రి జరిగిన ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని కథనం మేరకు రాత్రి సుమారు 8 గంటల సమయంలో జంగాలపల్లి బస్టాంప్ నుండి ఇంటికి నడుచుకొని వెళ్తున్న కుళ్లాయి వెంకటరమణను చౌడేపల్లి నుండి పలమనేరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం వెంకనుండి బలంగా ఢీ కొట్టినది ఈ ప్రమాదంలో వెంకటరమణ కుడికాలు విరిగింది వెంకట రమణ గట్టిగా అరవగా గ్రమస్థులు వచ్చి అతడిని 108 లో చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తలరించారు ఈ ప్రమాదంపై వెంకటరమణ కుమార్తె ఉత్తరాది గీత ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్సై నాగేశ్వరావు తెలిపారు.



## ఘనంగా నియోజకవర్గ మహిళా కార్యదర్శి జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ మహిళా కార్యదర్శి అను జన్మదిన వేడుకలు సోమవారం నగరంలోని స్థానిక టిడిపి రూరల్ మండల కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ కేక్‌కట్ చేసి అను దంపతుల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగదేశం పార్టీ కార్యలయ కార్యదర్శి మోహనరాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి తులసి, తెలుగుదేశం పార్టీ నాయకులు శశికర్ బాబు, రాజేంద్ర, రాజా, కంద, గోవింద రాజులు, మూర్తి పాల్గొన్నారు.



## ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్ తెలిపారు. ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కలిసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి పురవీధులలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం–మన ధ్యేయం, తల్లి శిశువుల ఆరోగ్యం మన కర్తవ్యం అంటూ నినాదాలు చేశారు. ఆరోగ్య రక్షణపై గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తప్పనిసరిగా ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఎండలు విపరీతంగా కాస్తున్నాయని, ప్రజలు వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందికి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ పంకజ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




# అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ –398, వాటర్ రిసోర్స్–1, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ –12, పోలీస్ శాఖ–09, ఎస్ఎస్ఎల్ఆర్–9, పంచాయతీ రాజ్ –24, సివిల్ సప్లై–2, విద్యా శాఖ–2, ట్రాన్స్పోర్ట్ –1, నేషనల్ హైవేస్–1, ఏపిఎస్పిడిసిఎల్–5, హౌసింగ్ –1, సాంఘిక సంక్షేమ శాఖ–1, గిరిజన సంక్షేమ శాఖ–1, ఐసిడిఎస్ –1, పబ్లిక్ హెల్త్ – 6, షుగర్ కెన్ – 1, ఎండోమెంట్ – 2, టి.టి.డి –1, మార్కెటింగ్ –1, స్కిల్ డెవలప్మెంట్ –1, వెరసి మొత్తం 480 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 వినతులు

(మొదటిపేజీ తరువాయి)

బార్ వద్ద వివిధ కంపెనీల వానలు రోడ్డుపై నిలబెట్టడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజి అరికట్టాలని, ప్రభుత్వ ఇళ్లు ఇప్పించాలని, జర్నలిస్ట్ కల్యాణిలో చెట్టు కొమ్మల వలన రాకపోకలకు ఇబ్బంది ఉందని , టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, పలు ప్రాంతాలలో సి.సి.రోడ్లు వేయాలని, చెరువులు ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించాలని, విశ్వ సాయి విద్యాలయం వద్ద రాకపోకలకు ఇబ్బంది ఉంది తొలగించాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీఈలు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.



## విద్యుత్ చార్జీలను ప్రభుత్వం పెంచలేదు

### ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఎస్పీడిసీఎల్ టౌన్, రూరల్ డివిజన్ ల నూతన భవన సముదాయాన్ని ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నానీలు సోమవారం ఉదయం ప్రారంభించారు. తిరుచానూరు రోడ్డులోని పాత భవనం ఆవరణంలోనే నూతన భవనాన్ని 2.8కోట్లతో నిర్మించారు. ఈ భవనంలో తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడులోని కొన్ని ప్రాంతాల అధికారులు విధులు నిర్వహించనున్నారు. తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి ఉమ్మడిగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, రూరల్ ప్రాంతం ట్విన్ సిటీస్ తరహాలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినా విద్యుత్ ఛార్జీలను ఎన్డీఏ ప్రభుత్వం పెంచ లేదని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు విద్యుత్ చార్జీలను పెంచలేదని ఆయన తెలిపారు. నగరం అందాన్ని దెబ్బతీస్తున్న కేబుల్స్ ను వెంటనే కేబుల్, ఇంటర్ నెట్ ఆపరేటర్లు తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిజిఎం వరకుమార్, ఈఈ ఆపరేషన్ టౌన్ డివిజన్ చంద్రశేఖర్ రావు, ఈ ఈ రూరల్ చిన్న రెడ్డప్ప, కన్స్ ట్రక్షన్ ఈఈ తిరుపతి బాలాజీ, తిరుపతి, చంద్రగిరికి చెందిన ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.



# పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి బస్టాండ్ పరిధిలో టవర్ క్లాక్ వద్దచంద్రగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ రూప రామమూర్తి అధ్యక్షతన ఇఓ వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో మజ్జిగ, తాగునీరు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉష్ణోగ్రతలు పెరిగడంతో సోమవారంగ్రామపంచాయతీ పరిధిలో బస్టాండ్ టవర్ క్లాక్ వద్ద మజ్జిగ, తాగునీరు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో స్థానికులతో పాటుగ్రామం మీదుగా ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే పాదచారులకు, ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు సోమవారం చంద్రగిరి గ్రామ పంచాయితీ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తొలి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో రామమూర్తి, నాగార్జున, అద్దెమ్మ, శివ, భాస్కర్, లోక, గురునాధంరెడ్డి, దేవ రోజులు, శ్యామల, లక్ష్మిదేవి, గుణశేఖర్‌తో పాటు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద తిరుపతి వాస్తవాలు కంప రాజు సురేష్ బాబు జాహ్నవి, నిరీక్ష, కీర్తన కార్వేటినగరం చెందిన గోపి కుటుంబ స్వామివారి గుడి ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ గుండెపోటుతో ఆకస్మిక మృతి

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని. తుంబకుప్పం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సి.దేవేంద్రారెడ్డి (51) సంవత్సరములు సోమవారం మధ్యాహ్నం 12:45గంటలకు గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. సోమవారం మధ్యాహ్న సమయంలో పొలం వద్ద పనులు చేస్తుండగా, ఆకస్మికంగా మృతి చెందడం పట్ల, గ్రామస్తులు గుండెపోటుతో మరణించి ఉండవచ్చునని తెలిపారు. ఇతని మృతి పట్ల మండలంలోని పలువురు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. గతంలో ఐదు సంవత్సరాలు ఎంపీటీసీగా పనిచేసి గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించిన ఇతని మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సోమవారం ఇతని మరణ వార్త తెలియగానే సోమవారం సాయంత్రం తెలిసిన బంధువులు స్నేహితులు బోరున విలపించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పైగా దహన క్రియలు జరుగునని వారి కుటుంబ సభ్యులు తెలియచేశారు.



## మండలంలో పల్లె పల్లెలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ మండలం హెడ్ క్వార్టర్స్ బస్టాండ్ ప్రాంగణంలో సోమవారం సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి కేకును కట్ చేసి పరస్పరం ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమం చేశారు. నాయకులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వారి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంపూర్ణ ఆరోగ్యలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు, మనిచంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు ఎక్స్ జడ్పిటిసి వీర రాఘవులు, వెంకటరత్నం రామనాథం, బాబునాయుడు, సురేంద్రనాయుడు, నాని నాయుడు, పవన్, మన్మధ నాయుడు, సర్పంచ్లు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



## చైల్డ్ ఫండ్ రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చైల్డ్‌ఫండ్ రాస్, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలో ఇంద్రానగర్ గ్రామంలోని రాస్ కార్యాలయంలో ఉచిత వైద్య సేవల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ స్రవంతి జనరల్ మెడిసిన్, డాక్టర్ అనంత్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సృజన గైనకాలజిస్ట్ ప్రజలకు ఆరోగ్యం, పోషక ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 24 మంది గర్భవతులు, బాలింతలకు, 90మంది చిన్నపిల్లలు, వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అలీ నిర్వహించారు. వైద్యాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ సరైన వయసులో వివాహం, సంతోషానికి నిలయమన్నారు. ఆసుపత్రి ప్రసవాలు,తల్లి బిడ్డకు ఆరోగ్యం ఆనందమన్నారు ఆడబిడ్డకు 21 మగ బిడ్డకు 25 వివాహ వయస్సు ఉండాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే గర్భిణీ తనిఖీలు చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే ప్రసవాలు చేయించాలన్నారు. కోత ప్రసవం,తల్లి బిడ్డ ఆరోగ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు కార్యక్రమంలో పిహెచ్ఎన్ కృష్ణవేణి అమ్మ సూపర్వైజర్ బహుద్దిన్ ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

### శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి

### ఐఎంపిపి పరిశ్రమ సహకారంతో అరవపాలెంలో రూ.30లక్షలతో తరగతి గదులు నిర్మాణం

### పాఠశాల అభివృద్ధి, మరిన్ని మౌలిక వసతుల రూపకల్పనకు రవి సన్నారెడ్డి హామీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ, అంకిత భావంతో లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో చిట్టమూరు మండలం అరవ-పాలెం సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలో ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎంపిపి) పరిశ్రమ సౌజన్యంతో రూ. 29.50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ భవనాన్ని ప్రారంభించారు.ఐఎంపిపి మేనేజింగ్ డైరెక్టర్ తైజో ఇవామి, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, ఐఎంపిపి సీఎఫ్ఓ హరిహరన్‌లు పాల్గొని నూతనంగా ప్రారంభించిన తరగతి గదులను ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతికి అందచేశారు. రవి సన్నారెడ్డి మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థిగా ఈ కార్యక్రమం తనకు ఎనలేని సంతృప్తిని ఇచ్చిందని, తాను చదివిన పాఠశాలకు, సమాజానికి తిరిగి ఇవ్వడం అనేది తన హక్కు, బాధ్యతని పేర్కొన్నారు. ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో పేరు ప్రఖ్యాతులతో రాణించలన్నదే తన ఉద్దేశమన్నారు. అన్నింటా విద్యార్థులు రాణించాలన్న రవి సన్నారెడ్డి రాష్ట్రస్థాయిలో మొదటి మార్కులు సాధించిన విద్యార్థికి లక్ష రూపాయలు, జిల్లా స్థాయిలో రూ. 50వేలు, మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 10వేల నగదు సాయాన్ని ప్రకటించారు.ఇవామీ మాట్లాడుతూ విద్యా రంగానికి తమవంతు సహకారం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.విద్యాసంస్థల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఐమాప్ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఐమాప్ చొరవను అభినందించిన నిరీషా, శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌలిక సదుపాయాలు చాలా వరకు మెరుగు పడ్డాయన్నారు. ఫలితంగా విద్యార్థులు నమోదు శాతం,విద్యా ఫలితాలలో మంచి పురోగతి సాధిస్తున్నారన్నారు. త్రోబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థిని వైభవ్యను సన్నారెడ్డి అభినందించి, రూ. 5వేలు నగదు బహుమతిని అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,నాయకులు మారం రెడ్డి చిరంజీవి రెడ్డి, వేణు రెడ్డి, సుందర రాజరెడ్డి, ఐఎంపిపి టెక్నికల్ అడ్వైజర్ తనే గవా, బిజెపి చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి, శ్రీసిటీ ప్రతినిధులు సురేంద్ర కుమార్, ఉద్దూరు రాజగోపాల్, విద్యా శాఖాధికారులు కృష్ణయ్య, వరప్రసాద్, పాఠశాల అధ్యాపకులు, ఐఎంపీపీ, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.





## ఉగాది పురస్కార గ్రహీతకు సత్కారం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అందుకున్న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాదం నాయుడు ను పలమనేరు కమ్మ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు కళామందిరంలో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ తెలుగు భాషకు ఎవరూ చేయని విధంగా సేవలు చేస్తున్న పి.తులసినాదం నాయుడు సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పురస్కారాన్ని అందించడం గర్వకారణం అన్నారు. అభినవ శ్రీకృష్ణదేవరాయలుగా కీర్తించబడుచున్న తులసి నాదం నాయుడును సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన రావు, కన్నయ్య నాయుడు, జగదీష్ నాయుడు, నివాస్ కుమార్, చంద్రశేఖర్ నాయుడు, హేమ, శాంతమ్మ, మార్కొండ నాయుడు, రుద్ర మూర్తి, రెడ్డప్ప, అమర్నాథ్ నాయుడు,బాబు, తదితరులు పాల్గొన్నారు.



## కోడలపై మామ దాడి

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాటూరు నందు జయ చంద్ర నాయుడు భార్య కుసుమపై మామ రీతాక్షి నాయుడు అమానుషంగా దాడి చేయడం జరిగినది. కుసుమ తల్లిదండ్రులకు ఒక గాను ఒక కూతురు కుసుమ తల్లిదండ్రులు తమ ఇంటికి రాకూడదని తన తండ్రి ఆస్తి అమ్మి డబ్బులు తీసుకురావాలని నిత్యం మామ రితాక్షి నాయుడు అతని కుమార్తె ప్రమీల అతని బామరిది భాస్కర్ నాయుడు వేధింపులకు గురి చేయడం జరుగుతున్నది. కుమారుడు జయ చంద్ర నాయుడు లేని సమయం చూసి తన కోడలు కుసుమపై కర్ర మరియు రాయితో దాడి చేసారు డబ్బులు తీసుకురావాలని విచక్షణ రహితంగా నాలుగు సార్లు పైగా దాడి చేస్తున్నారు. రీతాక్షి నాయుడు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి కావడం గమనార్హం. మారుతున్న నేటి సమాజంలో ఆడపిల్లలకు రక్షణ లేకపోవడం అత్తింటి వేధింపులు ఎక్కువ అవడం సర్వ సాధారణంగా మారిపోయాయి. బాధ్యత రాహిత్యంగా దాడి చేసిన రీతాక్షి నాయుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరో ఆడబిడ్డకు ఎలాంటి కష్టం రాకూడదని పాటూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోడలుపై దాడి సమర్థిస్తూ రీతాక్షి నాయుడుకు అధికార పార్టీ నాయకులు కొంతమంది వెన్నుండి నిలవడం బాధిత మహిళపై కనీస జాలి కనికరం చూపకుండా దాడి చేసిన రీతాక్షి నాయుడుకు ధన బలం ఉందని అతని వెనకాల అధికార పార్టీ నాయకులు బాధిత మహిళకు న్యాయం జరగకుండా తప్పుదోవ పట్టిస్తున్నారు. కుసుమ నాకు అన్యాయం జరిగింది న్యాయం చేయాలని బాధ్యత మహిళ కుసుమా పూతలపట్టు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. తన మామపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ వారిని కొరింది. కుసుమ తన భర్తపై రితాక్షి నాయుడు దాడి చెయ్యడమే కాకుండా తన కొడుకు జయ చంద్ర నాయుడుపై తప్పుడు కేసులు పెట్టాడు తప్పుడు కుసుమ పోలీస్ వారిని నాకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు.



# కిడ్నీ బాధితుడికి బాసటగా చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ

**– సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**
**– కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం, చిన్న కలికిరి పంచాయతీ,చిన్న కలికిరి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ భూత కన్వీనర్ ఆర్ చిట్టికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ



ప్రసాదరావు బాసటగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన 1,86,210 రూపాయల చెక్కును, సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో అందించి, బాధితుడికి అండగా నిలిచారు. పార్టీ బలోపేతానికి పనిచేయడంతో పాటు, ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ.., బాధ్యతతో సేవ చేసే నాయకులు, కార్యకర్తలకు అటు పార్టీ..,ఇటు ప్రభుత్వం చేయూతనివ్వడంలో వెనకాడదన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారాయన. ఈ సందర్భంగా టిడిపి భూత్ కన్వీనర్ ఆర్.చిట్టి, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్లమెంటు జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప, పెనుమూరు మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, టిడిపి యాదవ సాధికార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ అశోక్, చిన్న కలికిరి మాజీ సర్పంచ్ భాస్కర్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుర్రప్ప నాయుడు తదితరులతో కలిసి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును, వారు పుష్ప గుచ్చాలందించి, దుస్సాలవాతో ఘనంగా సత్కరించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**తిరుపతి, రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల, చిన్నపిల్లల విభాగం నందు "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఎస్ వి.వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఏ చంద్రశేఖరన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూస్థిరమైన భవిష్యత్తు కోసం భారతీయ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం. ఏప్రిల్ 7న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సమస్యలను హైలైట్ చేస్తుంది, ప్రజారోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి చర్యలు సమీకరిస్తుంది. 1950లో ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్వో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిది. ఇది ప్రతి సంవత్సరం కీలకమైన ఆరోగ్య ప్రాధాన్యతలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు, సంస్థలు మరియు సంఘాలను ఏకం చేస్తుంది. 2025 లో "ఆరోగ్యకరమైన ప్రారంభం " ఆశాజనక భవిష్యత్తులు " అనే ముఖ్య ఉద్దేశంతో తల్లి మరియు నవజాత శిశువు ఆరోగ్యం పై దృష్టి సారించి, నివారించ దగిన మరణాలను అంతం చేయాలని, మహిళల దీర్ఘకాలిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని దేశాలను కోరుతూ ఏడాది పొడవునా ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ , ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ప్రసూతి వైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ ప్రమీల, ప్రొఫెసర్ డాక్టర్ ఏఎస్ కిరీటి, ఎస్వీ వైద్య కళాశాల యూజి.పిజి వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి తీర్థం పుచ్చుకున్న సత్య

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం బిజెపి పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా బిజెపి కార్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సత్యనారాయణ ను చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా సత్య మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని, పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి తాను బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఎస్సీ మూర్చ రాష్ట్ర నాయకులు డైరెక్టర్ బాబు, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ఏపీఐఐసీకి ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదు

**– ఇరుగుళం సమావేశంలో పలు రైతులు ఏకగ్రీవ తీర్మానం**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** మండలం ఇరుగుళం,కొల్లడం,పెద్దఈటిపాకం,రాళ్లకుప్పం గ్రామాల్లో ఏపీఐఐసీ ద్వారా సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను మానుకోవాలని పలువురు రైతులు కోరారు. ఈ ప్రాంతంలో రెండో విడత భూసేకరణకు సంబంధించి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం ఇరుగుళం గ్రామంలో పలువురు రైతులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు విజయశంకర రెడ్డి,బాలసుందరం రెడ్డి మాట్లాడుతూ ఏపీఐఐసీకి ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదన్నారు.గతంలో ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు సమయంలోనే పారిశ్రామిక వాడకు భూములు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయలేదన్నారు.ఈ నేపథ్యంలో 2007లో మొదటి దశ భూ సేకరణ సందర్భంగా ఇరుగుళం,కొల్లడం,పెద్ద ఈటిపాకం తదితర గ్రామాల్లోని రైతులు భూములు ఇవ్వకపోవడాన్ని వారు గుర్తు చేశారు.బలవంతపు భూసేకరణ చేపడితే రైతులందరూ ప్రతిఘటించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ ప్రాంతంలో భూసేకరణను ఆపాలన్నారు.పైగా ఇప్పటికే ప్రత్యేక ఆర్థిక మండలిలో ఇంకా 40 శాతం భూములు ఖాళీగా ఉండగా మళ్లీ మూసాకన్ ఎందుకని వారు ప్రశ్నించారు.ఈ మేరకు రైతులు పలువురు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.ఇక్కడ రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు.ఈ సమావేశంలో రైతులు శ్రీరామచంద్ర రెడ్డి, నిరంజన్ రెడ్డి, సుశీల్ కుమార్ రెడ్డి, మునిచంద్రారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీధర్ రెడ్డి,రవి రెడ్డి, మురళినాయుడు, రజనీకాంత్, రాజేష్, మనోజ్ ధనంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రణాళికలు ఆచరించండి..

**– విద్యార్థులకు "రిమ్స్" ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి సూచన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** ఉన్నత లక్ష్యాల సాధనకు మంచి ప్రణాళికను ఆచరించాలని "రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్" (రిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రకాష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.సోమవారం బైరాగి పట్టెడలోని ఆ కళాశాల నందు ఎంబీఏ,ఎంఎస్సి (కంప్యూటర్స్) మొదటి సంవత్సరం విద్యార్థులకు "మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్"ఆధ్వర్యంలో"ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్"సదస్సు పేరుతో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై ఏడు రోజులపాటు శిక్షణ తరగతులను ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..పరిశ్రమలకు అవసరమైన వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. అనంతరం మ్యాజిక్ బస్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఏడు రోజుల సదస్సులో సాఫ్ట్ స్కిల్స్,కమ్యూనికేషన్ స్కిల్స్ ,కెరీర్ ప్లానింగ్స్,అలాగే మాక్ ఇంటర్వ్యూల పై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.అలాగే విద్యార్థులు ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్ లను సక్రమంగా వినియోగించుకున్నప్పుడే మంచి ప్లేస్మెంట్స్ సాధించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వై.కొండారెడ్డి, వై.ఆనంద్ రెడ్డి, వై.విజయ్ రెడ్డి,హెచ్ఓడిలు డాక్టర్ పి.నిరంజన్ రెడ్డి,పి.మధుర, అధ్యాపకులు అలాగే విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం

**– కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరుకార్పొరేషన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 13 వినతులు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.కోటి విరాళం అందజేత

**తిరుమల మేజర్ న్యూస్ :** ఒడిశాకు చెందిన శివమ్ కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, స్విమ్స్ ట్రస్టుకు రూ.20 లక్షలు, ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది.అదే రాష్ట్రానికి చెందిన బాలభద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చింది.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ కంపెనీల ప్రతినిధి వై.రాఘవేంద్ర విశ్వకర్మ విరాళం డీడీలను అందజేశారు.

**టీటీడీకి 30 లక్షలు విరాళం:** బెంగుళూరుకు చెందిన బీఎంకే నగేష్ అనే భక్తుడు సోమవారం ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.30 లక్షలు విరాళంగా అందించారు. దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా విరాళం డీడీలను అందజేశారు.





సూర్య www.suryaa.com






## రోగ్యకరమైన కుటుంబాలు సమాజానికి పునాది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుధారాణి**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆరోగ్యకరమైన కుటుంబాలు సమాజానికి పునాదని జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జి భారతి తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జి భారతి అధ్యక్షతన "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై" అవగాహన నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జి భారతి మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క నినాదం ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్'అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్లడం జరుగుతుంది. తల్లి, నవ జాతక శిశువులు, ఆరోగ్యకరమైన కుటుంబాలు సమాజానికి పునాది. ఈ దిశగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి హెచ్ ఓ డి అపోలో వారు మాట్లాడుతూ తల్లి, నవజాత శిశువుల మరణాలను అంతం చేయడానికి మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన గర్భాలు, జననాలు, మెరుగైన ప్రసవానంతర ఆరోగ్యానికి మత్తదు ఇవ్వడానికి, గర్భం, ప్రసవం, ప్రసవానంతర కాలానికి సంబంధించిన ఉపయోగకరమైన ఆరోగ్య సమాజాన్ని అందించుట. ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించుట ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ ప్రసాద్, డాక్టర్ దివ్య,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనూష, డాక్టర్ అరుణ్ తేజ్ అర్బన్ పిహెచ్చి డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో సోమవారం రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది.ముందుగా అర్చకులు పుణ్యాహవచనం, సద్యో అంకురార్పణ, రక్షాబంధనం, విశేషారాధన చేశారు. ఆ తరువాత రక్షాబంధన, అగ్ని ప్రతిష్ఠ, మధుపర్కం, కన్యా దానం, మహాసంకల్పం, స్వామి, అమ్మవారికి ప్రవరలు, మాంగళ్య పూజ చేపట్టారు. అనంతరం మాంగళ్య ధారణ, ఉక్తహోమాలు, పూర్ణాహుతి, నివేదన, అక్షతారోహణం, ముత్యాల తలంబ్రాల సమర్పణ, విశేష నివేదన, మాలమార్పిడి, అక్షతారోహణ, హారతి, చతుర్వేద పారాయణం, యజమానికి వేద ఆశీర్వాదం, హారతి ఇచ్చారు. కల్యాణం అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## అవినీతి, హత్యలుతో జగన్ నీచ రాజకీయం

**– మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో సాగిన అరాచకం, అవినీతి, హింసాత్మక రాజకీయాలను భరించలేక ప్రజలు ఛీకొట్టి వైసీపీ పార్టీని 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు నేడు ప్రశాంతగా ఉన్నారనీ మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు ఆరోపించారు. ప్రజల ప్రశాంతత జగన్ రెడ్డి లాంటి ఫ్యాక్షనిస్టుకి నచ్చక, రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టించాలని కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నాడు. తండ్రి శవాన్ని రాజకీయంగా వాడుకొని పార్టీని స్థాపించిన వ్యక్తి, ఇప్పుడు శవాల మీదే తన రాజకీయ జీవితం నిల బెట్టుకోవాలనుకుంటున్నాడు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేయటం బెంగళూరుకి వెళ్లి రెస్ట్ తీసుకోవటం జగన్ రెడ్డికి తెలిసిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తోపుదుర్తి సోదరులు సాగించిన అరాచకాలు, దౌర్జన్యాలకు బలైన బాధిత కుటుంబాలు అనేకం ఉన్నాయి. వారందిరినీ జగన్ పరామర్శించాలి. "యథా లీడర్ తథా క్యాడర్" అన్నట్టు జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను ఆదర్శంగా తీసుకున్న వైసీపీ గుంటనక్కలు హద్దు లేకుండా అరాచకం చేయటంలో ఆరితేరారు. ఐదేళ్ల అధికారమదంతో, కొల్లగొట్టిన డబ్బుతో కన్నుమిన్నూ కాకుండా విర్రవీగారు. పాపిరెడ్డిపల్లిలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణకి నీచ రాజకీయ రంగు పులిమి అవసానదశలో వున్న నీ పార్టీని బతికించుకోవాలని చూస్తున్నావా జగన్ రెడ్డి? అని ప్రశ్నించారు. లింగమయ్య హత్య రాజకీయాలు, పార్టీలు, కులాలకు సంబంధం లేదు. వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే దాన్ని రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు. మళ్ళీ సీమలో మళ్లీ రక్తచరిత్ర మొదలు పెట్టడానికి వస్తున్నావా జగన్‌రెడ్డి? నీ అధికార దాహం తీర్చుకోవడానికి ప్రశాంతగా ఉన్న జిల్లాలో అరాచకం సృష్టించడానికి వస్తున్నావా? నీ పాదం ఎక్కడ పెడితే అక్కడ ఫ్యాక్షన్ బూతం మళ్లీ బుసలు కొడుతోంది జగన్ రెడ్డి. తోపుదుర్తి సోదరులు కొడవళ్లు, మారణాయుధాలు పెట్టి.. రామగిరికి వారి అనుచరులను పంపించి అరాచకం చేయాలనీ కుట్రలు చేసారు. తోపుదుర్తి అడ్డుకున్న ఓ బీసీ ఎస్సైపై తోపుదుర్తి దౌర్జన్యం చేశాడు. జిల్లాలో 45 మందిని పొట్టనపెట్టుకున్న చరిత్ర వైసీపీది. ఒక్క లింగమయ్య కుటుంబాన్నే కాదు.. తోపుదుర్తి సోదరుల వలన బలైపోయిన బాధితులందరిని జగన్‌రెడ్డి పరామర్శించాలి. అనంతపురానికి హత్య రాజకీయాలు తప్ప జగన్ రెడ్డి ఏమి చేశాడో సమాధానం చెప్పి జిల్లాలో అడుగు పెట్టాలన్నారు.వైసీపీ హయాంలో తోపుదుర్తి సోదరులు తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారంటూ ఫేస్‌బుక్‌లో ఇటీవల పోస్టులు పెట్టిన ఓ యువకుడు రైలు పట్టాలపై శవమై తేలాడు.అతని కుటుంబాన్ని కూడా పరామర్శించు జగన్ రెడ్డి అన్నారు.పరిటాల రవి హత్య వెనుక ఉన్న నీ పాత్ర గురించి, పరిటాల రవి హత్య వెనుక నీ పాత్ర ఎప్పుడో ప్రజలు అర్థం చేసుకున్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలన వల్ల రాష్ట్రంలో పరిశ్రమలు మూతపడ్డాయి, యువతకు ఉపాధి అవకాశాలు తగ్గాయన్నారు. రాష్ట్రానికి ఉపయోగపడే పనులు చెయ్యి, లేకపోతే ప్రజలు ఈసారి నీ రాజకీయ జీవితం మీదే తుది తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**– జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరుక్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం నగరం లోని స్థానిక ఏ ఆర్ పోలీసు భవనము నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజుని డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబు ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యం అన్నారు.



## విద్యార్థి దశ నుండే..లోకజ్ఞానం కలిగి ఉండాలి : సాంస్క్రిట్ వర్సిటీ వైస్ ఛాన్సలర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుండే లోకజ్ఞానం కలిగి ఉండాలని నేషనల్ సాంస్క్రిట్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి అన్నారు.స్థానిక కట్టకిందపల్లిలో ఉన్న నలంద హై స్కూల్ 35వ వార్షికోత్సవం కచ్చపి కళామందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీఎస్ఆర్. కృష్ణమూర్తి,నలంద పాఠశాల కరస్పాండెంట్ వెంకటరమణారెడ్డి, ఆనంద్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు.విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఎదగాలన్నా, ఉన్నత స్థాయిలో ఉండాలన్నా సరే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యం అని అన్నారు. డైరెక్టర్స్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు.చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థి దశనుండే సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని ఇతరులకు సహాయ పడగ గుణములను పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. మా పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని అని అన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మునికృష్ణ, రవీంద్రనాథ్ రెడ్డి, భాస్కర్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 11 మంది కి రూ.1,10,000ల జరిమానా

**- ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి**

**- అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి ఇన్స్పెక్టర్లు సుబ్బా రెడ్డి, సంజీవ్ కుమార్ , భాస్కర్ నాయక్ వార్లు సోమవారం కేసుల వివరరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 11 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000 చొప్పున మొత్తం 11 మందికి 1,10,000 జరిమానా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ పోలీస్ సిబ్బంది బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## రూరల్ మండలం ఎంపీపీగా మూలం చంద్రమోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ పదవి కి గత నెల 27వ తేదీ జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి చెందిన మూలం బాబు రెడ్డికి వైయస్సార్ పార్టీ ఎంపీటీసీలు 33 మంది మద్దతి తో తిరుపతి రూరల్ మండలం ఎంపీపీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం తిరుపతి రూరల్ మండలం ఎంపీపీగా మూలం చంద్రమోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలాన్ని అభివృద్ధి చేయడంలో రాజకీయం చేయొద్దని ఆయన సూచించారు. అధికారులు, అనధికారులు కలిసి సమిష్ఠ కృషితో అభివృద్ధి చేద్దామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకి పుష్ప గుచ్చాలు అందజేసి, శాలవాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు.



## నేడు ఎమ్మెల్యేచే ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు ఎంపీడీవో పురుషోత్తం తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## వివాహిత ఆత్మహత్య



**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుడిసిబండ పంచాయతీ కొండ సముద్రం లో వివాహిత కానగచెట్టుకు చున్నీ తగిలించుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్తే గ్రామస్తుల కథనం మేరకుగంగులప్ప భార్య కవిత(36) ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్య చేసుకుందని తెలిపారు ఈమెకు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పరారీలో ఉన్న నేరస్తుడు పట్టివేత



యాదమరి మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో టీవీల చోరీ ఘటనలో పరారైన ఒక నిందితుడిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ ఈశ్వర్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో టీవీలు చోరీ జరిగిన కేసులో ఐదుగురు నిందితులను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపామని చెప్పారు.అయితే ఈకేసుల్లో ఏ2 నిందితుడిగా ఉన్న తెల్లరాళ్లపల్లి పంచాయతీ సంపంగి నెల్లూరుకి చెందిన 24 సంవత్సరాల వయస్సు గల దామోదరంని సోమవారం తమిళనాడు సరిహద్దు కన్నికాపురం బస్టాప్ వద్ద అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి రూ.1.35 లక్షల విలువైన ఒక టీవీని స్వాదీనం చేసుకుని రిమాండ్ కు పంపామన్నారు.ఈ కార్యక్రమంలో రైటర్ కృష్ణమూర్తి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర కీలకం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నాయుడుపేటలోని తుమ్మూరు అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి పి.సంయుక్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సంయుక్త మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో శరీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఎదుటి వారిని మానసికంగా ఇబ్బంది కలిగించేలా వ్యవహరించరాదన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం వంటివి చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశా చెంచుకిష్టయ్య, న్యాయవాదులు సోమశేఖర్, సుమన్, ఎస్ఐ ఆదిలక్ష్మి, డాక్టర్ సుబ్బారావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డిని పారామర్శించిన బియ్యపు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు పెద్దలు తాడిపత్రి చెంచు రెడ్డి ఆరోగ్యం చున్నించి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవ్వడం జరిగింది. వారి ఆరోగ్యం గురించి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, పీఎం చంద్ర, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఆదిమూలం జన్మదిన వేడుకలు

**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడులో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు పలువురు ఘనంగా జరుపుకున్నారు.సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న) జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం, ఎంపీటీసీ బాలసుందరం రెడ్డి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో పార్టీ నాయకుడు పరమశివంతో కలసి పార్టీ శ్రేణుల మధ్య టిడిపి మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న) కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పరమశివం మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవ పరమావధిగా ముందుకు వెళ్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే ఆదిమూలంమే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసెంబ్లీలో సమస్యలను ఎమ్మెల్యే లేవనెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంకా భవిష్యత్తులో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ముందుకు సాగడానికి భగవంతుని



ఆశీస్సులు ఎమ్మెల్యేపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తదనంతరం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణ, శివానందం,శశిమోహన్ నాయుడు,ప్రదీప్,జడేరిబాబు, ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ ఆచారి,సురేంద్ర రెడ్డి,బిజెపి మోహన్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**గుడిపాల మేజర్‌న్యూస్:** మండలం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం బాగుంటుందని డాక్టర్ సంధ్యా పేర్కొన్నారు ఐక్యరాజ్యసమితి విభాగమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర సంబంధించిన సంస్థల ప్రయోజనాకత్వంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. 19 50 సంవత్సరాల నుండి ప్రతి ఏడాది 7 రోజున ప్రజల ఆరోగ్యం ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపట్ల చైతన్యవంత చేసే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనవాయుతగా వస్తున్నట్లు డాక్టర్ సంధ్య తెలిపారు ఈ సంవత్సరం తల్లులు మరియు శిశువుల ఆరోగ్యమే ప్రధాన విషయాన్ని సంస్థ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుందని ఆమె తెలిపారు.కోవిడ్ సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు ఎనలేని మని ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు అనేక కష్టాలను ఎదుర్కొంటూ వృత్తినే దైవంగా భావించి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మానవతా దృక్పథంలో కరోనా బారిన పడిన ఎంతో మంది రోగులకు వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దామని డాక్టర్ సంధ్య గుర్తు చేశారు. ఆరోగ్యం లేని మనిషి జీవితం అంతా ఏమి సాధించలేదని మంచి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని ఆరోగ్యం పై నిర్లక్ష్యం పనికిరాదని మంచి ఆరోగ్యం తర్వాతే ఏదైనా అని తమ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య,బాల సూర్యనారాయణ,సి హెచ్ ఓ విజయ, సూపర్వైజర్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకా ళహస్తి విద్యా ప్రకాశా నంద ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిసు_న్నట్లు కళాశాల ప్రధాన ఉపా ధ్యాయుడు సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఇంటర్మీడియట్ ప్రవేశాలు కోసం విద్యార్థులు వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని, ఉన్నత విద్యలతో కూడిన విద్యను తమ కళాశాల విద్యార్థులకు అందజేస్తుందని ,కావున విద్యార్థులు తమ ప్రభుత్వ కళాశాలలో చేరి ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కోరారు . నేడు తమ కళాశాలలోని ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పుస్తకాలను అందజేశామని, అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం నేటి నుంచే విద్యార్థులకు అందజేస్తున్నామని, అన్ని సదుపాయాలతో కూడిన సదుపాయాలు తమ కళాశాలలో ఉన్నాయని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరారు.

## సొంత గ్రామంలో పర్యటించిన మాజీ ఉపముఖ్యమంత్రి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి కార్వేటి నగరం మండలంలోని సొంత గ్రామం పాదిరికుప్పంలో సోమవారం పర్యటించారు. పాదిరికుప్పం గ్రామంలోని తన పాత మిత్రులను సమీప బంధువులను పలు ఆరోగ్య సమస్యలపై బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు దాము అనారోగ్యంతో బాధపడుతుండగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరగా ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీనివాసులు కుమార్తె వైసిపి నాయకురాలు సంజీవమ్మను , రేషన్ డీలర్ తన చిన్ననాటి స్నేహితుడు శ్రీనివాసులను , గ్రామస్తుడు బంధువు ముని నాదం అనారోగ్యాలతో బాధపడుతుండగా ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. అలాగే ప్రమాదవశాత్తు కాలు విరిగిన చంద్రాను, గ్రామంలోని టైలర్ చిన్నయ్య భార్య క్రితం మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి బంధువు బీసీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు భార్య ప్రజ్ఞ ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కాగా పరామర్శించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రామస్తులను బంధువులను చిన్ననాటి స్నేహితులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనుంజయ వర్మ, రైతు విభాగం నాయకులు చందు రాజు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు వెంకటరత్నం, శేషాద్రి, సింగిల్ విండో ప్రెసిడెంట్ లోకనాథరెడ్డి, అన్నూరు సర్పంచ్ ఆదామ్, అడ్వకేట్ స్టీఫెన్, వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మా భూమిని మాకు ఇప్పించండి



**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మండలంలోని గంగిరెడ్డి పల్లి గ్రామం దళితవాడ ప్రజలకు 1977 వ సంవత్సరం అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కరువు సమయంలో 18 మందికి వ్యవసాయ నిమిత్తం 18/1 నుండి 18/5 వరకు సర్వేనెంబర్ లో భూమిని మొత్తం ఐదు ఎకరాల భూమిని 18 మందికి మంజూరు చేయడం జరిగింది. కాలనుగుణంగా 18 మంది సభ్యులలో నలుగురు సభ్యులపై పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయడం జరిగింది. అందులో అప్పటి రెవిన్యూ రికార్డులు ప్రకారం 18 మంది పేర్లు పొందుపరిచి అందులో గాను 18 మంది సభ్యుల ప్రభుత్వం భూమిని తగురీతులు సాగు చేసుకోవడం జరిగింది . ఇదే అదునుగా 2019వ సంవత్సరంలో కొంతమంది అధికారులు, స్థానిక నాయకులు కలిసి బినామీలు స్థలాన్ని కొనుగోలు చేసి నలుగురు పట్టాదారు పాసు పుస్తకం దారుల దగ్గర విక్రయఅగ్రిమెంట్ చేసుకుని మమ్మల్ని మోసం చేయడం జరిగింది. వెంటనే అధికారులు స్పందించి, నలుగురు పై ఉన్న పాసుపుస్తకాలు రద్దుపరిచి రెవెన్యూ రికార్డుల ప్రకారం 18 మందికి న్యాయం చేయాలని వారు సోమవారం రామచంద్రాపురం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాలముని ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపల్లి గ్రామ దళితులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు ఘనంగా జరిగింది. వారు మాట్లాడుతూ తల్లి నవజాత శిశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి నివారించ దగిన మరణాలను అంతం చేయాలని మహిళల దీర్ఘ కాలిక శ్రేయస్సు కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తల్లి మరియు పిల్లల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ' ఆయుష్మాన్ భారత్ 'జాతీయ ఆరోగ్య మిషన్' వంటి కార్యక్రమాల ద్వారా సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. గర్భిణి స్త్రీలకు పోషకాహారం, విశ్రాంతి, గర్భ ధారణ ప్రమాద సంకేతాలు గర్భ సమయంలో తీసు కొన వలసిన జాగ్రత్తలపై అవగాహన అందజేయడం జరుగు తుందన్నారు. రక్తహీనత్ ముక్తి భారత్ ద్వారా కౌమార దశలో ఉన్నవారికి గర్భిణి స్త్రీలలో రక్తహీనత నిర్ధారణ, చికిత్స వంటి సేవలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పునరుత్పత్తి శిశు ఆరోగ్యం పోర్టల్ గర్భిణిస్త్రీలు నవజాత శిశువులను ట్రాక్ చేయడానికి ప్రసవానికి ముందు ప్రసవం, ప్రసవానంతర సేవలు సకాలంలో అంద జేయడానికి తోడ్పడు తుందని తెలియజేసారు. అలాగే ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నినాదమైన ఆరోగ్య కరమైన ఆరంభం ఆశా జనక భవిష్యత్తులు' అనే ఈ నినాదాన్ని ప్రజలలో తీసుకెళ్ళాలన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి స్విమ్స్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి మెటర్నిటి హాస్పిటల్ ఆర్ఎమ్ఓ, డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి డిఎల్ఎటిఓ, డాక్టర్ పద్మావతి, ఎపిడెమాలజిస్ట్ డాక్టర్ లావణ్య, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో ఇతర సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం హామీ మేరకు గృహ మంజూరుతో ఒక లక్ష చెక్కు అందజేత : కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లాలో తిరుచానూరు నందు ప్రథమ్-థింక్ గ్యాస్ కంపెనీ వారి డొమెస్టిక్ పైప్లైన్ సహజ వాయు సరఫరా ప్రారంభ కార్యక్రమ పర్యటన నేపథ్యంలో ఈ సంవత్సరం జనవరి 12న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ సందర్శన సమయంలో కుటుంబం లోని మహిళ కె.లీలావతి, భర్త శరవణ వారు తమకు ఇల్లు మంజూరు చేయమని, ఆర్థిక సహాయం చేయాలని కోరగా సిఎం సమ్మతించి తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కి ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం సదరు గృహిణి కే. లీలావతి దంపతులకు ఒక లక్ష రూపాయల చెక్కును గృహ మంజూరుతో అందించారు. ఈ నేపథ్యంలో సదరు దంపతులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, తిరుపతి సిసిఎస్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు పర్యవేక్షణలో, తిరుపతి సిసిఎస్ డిఎస్పి శ్యామ్ సుందరం , ఇన్స్పెక్టర్లు:- యన్. శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ సిసిఎస్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి



విచారించి, వారి యొక్క కదలికల పైన నిఘా పెట్టి ముద్దాయి డిల్లీ గణేష్ ను అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి 20-03-2025 వ తేదీ రేణిగుంట రోడ్డు లో ఉన్న కళ్యాణ మండపంలో రిసెప్షన్ జరుగుతున్న సమయములో రూమ్‌లో ఉన్న బంగారు, వెండి, డబ్బులు ఉన్న గిఫ్ట్ బాక్స్ దొంగిలించబడినది, అని తిరుపతి జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసు స్టేషన్ నందు తిరుపతి టౌన్, శ్రీనివాసపురముకు చెందిన రాజగోపాల్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. సోమవారం ఉదయం 10.00 గంటలకు తిరుచానూరు రోడ్డులో తాటి బెల్లం హోటల్ సమీపములో అంతర్ రాష్ట్రముద్దాయిని అరెస్టు చేసి, అతని నుండి 11.2 గ్రాముల బంగారు, 674 గ్రాముల వెండి ఆభరణములు, 59,500 రూపాయల నగదు, చోరికి ఉపయోగిస్తున్న హీరో ప్రొ మోటార్ సైకిల్‌ను స్వాదినం చేసుకోవడం జరిగింది. ముద్దాయి డిల్లీ గణేష్, చెడు అలవాట్లుకు అలవాటు పడి, చదువు మానేసి దొంగతనాలు చేయడం మొదలుపెట్టినాడు. 2013 నుండి 2021 వరకు తన మిత్రులతో కలసి జట్టు గా ఏర్పడి, ప్రజల లను బెదిరించి, వారి వద్ద ఉన్న బంగారు, డబ్బు బలవంతముగా లాక్కొని, వారిని భయభ్రాంతులకు గురిచేసి, దొంగతనాలు చేసేవాడు. ఈ క్రమంలో మాధవరం, పూనామాలై పోలీస్, వారు ఇతడిని పట్టుకుని సుమారు 08 కేసులలో చోరీ నగలు రికవరీ చేసి సెంట్రల్ జైల్, చెన్నై కు పంపినారు. జైల్ నుండి బయటకు వచ్చి కొత్త తరహా నేరములు అనగా పెండ్లిలు జరుగుతున్న సమయములలో నూతన వధువరులకు పెండ్లికి వచ్చిన వారు ఇచ్చు బహుమతులు, నగదును దొంగిలించడం అలాగే చిన్న, చిన్న పట్టణాలలో తిరుగుతూ బ్యాంక్ ఏటిఎంల వద్దకు వస్తున్న అమాయక ప్రజలకు గమనించి వారికి సహాయము చేయు విధముగా వారితో కలసి పోయి వారికి తెలియ కుండా వారి వద్ద ఉండి పిన్ నెంబర్లు సేకరించి వారి ఏటిఎం కార్డ్‌లో మార్చి వేసి వారి డబ్బులు ఏటిఎంలను నుండి దొంగిలించడం వంటి నెరములు చేసినాడు. ఆ కేసులలో మదురై పోలీస్ వారు పట్టుకుని జైల్‌కు పంపినారు. వివిధ పోలీస్ స్టేషన్ లలో మొత్తం 13 కేసులు ఉన్నాయి.

**ముద్దాయి వద్ద నుంచి సిజ్ చేసిన వస్తువులు...** 11.2 గ్రాముల బంగారు నగలు, 674 గ్రాముల వెండి ఆభరణములు, రూ.59,500ల నగదు, చోరికి ఉపయోగిస్తున్న హీరో ప్రొ మోటార్ సైకిల్. మొత్తం 3,00,500 రూపాయల విలువైన సొత్తులు స్వాదీనము చేసుకున్నారు.

ప్రజలు అమాయకంగా బ్యాంక్ ఏటిఎంల వద్ద ఉన్న అపరచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి విలువైన డబ్బులు కోల్పోకుండా ఉండాలని సూచించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్లు యన్. శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ యం.ప్రదీప్ కుమార్ రెడ్డి, క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు అయిన మురళి, రమేశ్, గోపికృష్ణ, మునిరాజ, కానిస్టేబుల్ నాగరాజు, మోహన్, ప్రసాద్‌లను తిరుపతి జిల్లా ఎస్పీ అభినందించి వారికి నగదు రివార్డ్‌లు అందజేశారు.

## తిరుపతి నగరపాలక చలివేంద్రాల్లో చల్లని తాగునీరు అందిస్తాం : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో నగర ప్రజలు, యాత్రికుల దాహార్తిని తీర్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాల్లో చల్లని (కూల్)నీరు అందిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో రామానుజ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మధ్యాహ్నం కమిషనర్ ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలు, విచ్చేసే యాత్రికులకు వేసవిలో దాహార్తి తీర్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని 12 ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ చలివేంద్రాల్లో చల్లని(కూల్ వాటర్) త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తె చల్లని మజ్జిగ కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని, దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డీఈ లలిత తదితరులు ఉన్నారు.





జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116